# అసంపూర్తిగా ఉన్న
# బాలికల బీసీ హాస్టల్ భవనాలు పూర్తి చేయాలి

**శాసన మండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న బాలికల బీసీ హాస్టల్ భవనాలను పూర్తి చేయాలని శాసన మండలి సమావేశంలో భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో తొండూరు మండలంలో నాలుగు సంవత్సరాల క్రితం బీసీ మిగతా 2పేజీలో

18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 18 మార్చి 2025 : పేజీలు 8



# మండలాల్లో మొక్కుబడి
# గ్రీవెన్స్
## బాధితులంతా కలెక్టరేట్ కే..

- నమ్మకం కోల్పోయిన క్షేత్రస్థాయి అధికారులు
- సమస్యలు పరిష్కరించకుండానే ఫైల్స్ క్లోజ్ ?
- ఫలితంగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- కలెక్టర్ కార్యాలయానికి కుప్పలు తెప్పలుగా అర్జీలు

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. నిర్లక్ష్యంతో కొందరు, రాజకీయ ఒత్తిళ్లతో మరికొందరు ప్రజా ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారు. జిల్లా స్థాయిలో మెరుగ్గా ఉన్నా మండలాల్లో ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. గ్రీవెన్స్ సెల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఇచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లిప్తత కనిపిస్తోంది. అర్జీదారులను వందల సార్లు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. కనీసం ఎన్ని వినతులు వచ్చాయి.. వాటికి ఏ స్థాయిలో పరిష్కారం లభిస్తుంది వంటి ప్రాథమిక అంశాలను కూడా చాలా మంది అధికారులు పరిశీలించకుండా, వాటిని నమోదు చేయకుండానే బుట్టదాఖలు చేస్తున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం నిర్వహించిన పరిశీలనలో అనేక ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపించింది. సకాలంలో అధికారులు కార్యాలయాలకు చేరుకోకపోవడం, వచ్చినా తీరిగ్గా 11 గంటలకు తమ స్థానాల్లో కూర్చోవడం, అర్జీదారుల పట్ల చిన్న చూపుతో వ్యవహరించడం కనిపించింది. 2లో



# ఇక నుంచి
# వైఎస్ఆర్ కడప

**వైఎస్ఆర్ జిల్లాలో కడప పేరు చేరుస్తూ క్యాబినెట్ కీలక నిర్ణయం**

**కడప బ్యూరో - మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ జిల్లా పేరుపై సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేబినెట్ బేటీలో ఇకపై జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదించింది. వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ మిగతా 3పేజీలో

# కడప కలెక్టరేట్‌లో..
# వ్యక్తి హల్‌చల్


**జిల్లా అధికారుల ఎదుటే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్** కడప కలెక్టర్ కార్యాలయంలో ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా మిగతా 3పేజీలో

# ప్రారంభమైన
# పది పరీక్షలు

- ఈ పరీక్షలకు 27,800 మంది గాను 27,648 మంది హాజరు
- పరీక్షా కేంద్రలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శంషుద్దీన్
- పరీక్షా కేంద్రాల వద్ద ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేదం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి జిల్లా వ్యాప్తంగా 161 కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయి ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 వరకు జరగనున్నాయి. ఉదయం ఎనిమిది గంటలకు విద్యా హాల్ టికెట్లతో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఈ పరీక్షలకు మిగతా 2పేజీలో

# తండ్రి పరలోకానికి..
# కూతురు పరీక్ష హాల్లోకి..

- మానసిక ధైర్యాన్ని నింపి పరీక్షలకు పంపిన ఉపాధ్యాయురాలు
- ఉపాధ్యాయురాలిని అభినందిన పలువురు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వేంపల్లి మండలం కుమ్మరాంపల్లెకు చెందిన రవళి అనే అంధ విద్యార్థిని వేంపల్లికి చెందిన సహిత భవిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నది. ఆ విద్యార్థిని ఈ రోజు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావలసి ఉండగా నిన్నటి రోజున తన తండ్రి గోపాల్ అకాల మరణంతో పరీక్షలకు హాజరు కాలేనని ఇంట్లో వారికి చెప్పడంతో వారు భవితా సహిత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు సుజాతకు తెలుపగా ఆమె కుమ్మరాంపల్లిలో ఉన్న వారి ఇంటికి వెళ్లి ఆ అమ్మాయికి మానసిక మనో ధైర్యాన్ని నింపి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించి సఫలీకృతం కావడంతో ఆ ఉపాధ్యాయురాలుకు చుట్టుపక్కల వారు ధన్యవాదాలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 18 మార్చి 2025

# ప్రారంభమైన పది పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

27,800 మంది గాను 27,648 మంది హాజరయ్యారు 152 మంది గర్హాజరయ్యారు ప్రైవేటు విద్యార్థులు 51 మంది గాను 41 మంది హాజరయ్యారు పదిమంది గర్హాజరయ్యారు ఏడు మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 54 సెంటర్లను కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ శంషుద్దీన్ ఆరు సెంటర్లను పరిశీలించారు. జిల్లా పరిశీలకులు బి మధుసూదన్ రావు మూడు సెంటర్లనులను పరిశీలించారు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ తెలిపారు అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు పరీక్షా కేంద్రంలోకి అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు ప్రవేశాన్ని నిషేధించారు విద్యార్థులు హాల్ టికెట్లు చూపించి ఆర్టీసీ బస్సులలో వచ్చేత ప్రయాణం చేసే అవకాశం కల్పించారు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**




**కడప, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, మెప్మా పిడి కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సి.యం.గారూ! రైతుల గోడు పట్టదా?

**బిఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు**

**అన్న దాత సుఖీ భవ పథకం అడ్రసే లేదు : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల గోడు ఏ మాత్రం పట్టడం లేదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులు పండించిన ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా రైతుకు లభించడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవ లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కందికి క్వింటాలుకు రూ7,550 కాగా మార్కెట్ లో దక్కేది రు 6,500 మాత్రమే.శనిగకు రు 5650 కు గాను రు 5200, మినుముకు రు 7400 కు గాను రు 6000,పెసర కు రు8662 కు రు 7000,జొన్నకు రు3371కు రు2200,మిరపకు రు11781 కి రు 9000 మాత్రమే రైతుకు మార్కెట్ లో దక్కుతోంది. పసుపుకు గత సంవత్సరం క్వింటాలుకు రు 15000 లు లభించగా ఈసారి రు7000 లు మాత్రమే లభిస్తుంది.అన్న దాత సుఖీ భవ పథకం అడ్రసే లేదు. 2024 - 25 ఆర్థిక సంవత్సరం లో రు 10706 కోట్లు యెగ్గొట్టింది. 2025- 26 బడ్జెట్ లో రు 10706 కోట్లు కావలసి యుండగా కేవలం రు 6300 కోట్లు మాత్రమే కేటాయించడమయింది. రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవని కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు ప్రభు త్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలి.అన్న దాత సుఖీ భవ పథకం క్రింద ప్రతి రైతు ఖాతాకు ఈ సంవత్సరం బకాయిలతో కలిపి రు 40,000లు వేయాలి.

# మండలాల్లో మొక్కుబడిగా..గ్రీవెన్స్ సెల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సమస్యల పరిష్కారంలో అత్యంత కీలకమైన మండల స్థాయి అధికారుల పనితీరు అధ్వానంగా ఉంది. ప్రజలు వినతులిచ్చేందుకు వస్తే చాలా మండలాల్లో అధికారులు అందుబాటులో ఉండటం లేదు. అధికారులున్న చోట కూడా వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై అధికారులు వినతులు స్వీకరించాలి. అవకాశం ఉన్న వాటికి తక్షణం, కాని వాటికి నిర్దిష్ట కాలంలో పరిష్కారం చూపాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అధికారుల నిర్లక్ష్య ధోరణి తో క్షేత్ర స్థాయిలో వీఆర్వో, పంచాయితీ కార్యదర్శి, తహసీల్దార్, ఎంపీడీవోల వద్దకు సమస్యలున్న బాధితులు వెళ్లడం తగ్గించేశారు. తమ సమస్యలు చెప్పుకుంటే పరిష్కారమవుతాయనే నమ్మకాన్ని క్షేత్రస్థాయి అధికారులు కల్పించకపోవడంతో నేరుగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి వచ్చేస్తున్నారు. ఫలితంగా కలెక్టరేట్ మాత్రం అర్జీదారులతో కిటకిటలాడుతోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు అందుబాటులో ఉంటూ వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్సీ నిర్వహిస్తున్నారు. అందుకే బాధితులు చిన్నచిన్న సమస్యలపై కూడా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నారు. సోమవారం పరిశీలిస్తే జిల్లాలోని పలు మండలాల తహసీల్దార్లు 30 నిమిషాలు అటుఇటుగా 11 గంటల సమయానికి గ్రీవెన్సీడేకు హాజరయ్యారు. తహసీల్దార్లు హాజరవ్వని చోట మాత్రం డిప్యూటీ తహసీల్దార్లు బాధ్యత తీసుకున్నారు. కొన్నిచోట్ల కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయపాలన ఏమాత్రం పాటించ లేదు. అధికారులు సమయానికి వచ్చినా ఆర్జీదారులు మాత్రం తహసీల్దార్ కార్యాలయాల్లో కనిపించలేదు. అదే సమయంలో జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 250 మంది హాజరై గోడు చెప్పుకున్నారు. మండల స్థాయిలో ఎన్నిసార్లు అర్జీలిచ్చినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని భాదితులు గోడు వెళ్లబోసుకున్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు అండగా నిలవాల్సిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు సమస్యల్ని పట్టించుకుని పరిష్కరిస్తారన్న నమ్మకం కల్పించడంలో విఫలమవుతున్నారు.

### క్షేత్ర స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు..

గ్రీవెన్సెల్ అర్జీలను పరిశీలిస్తే అత్యధికంగా రెవెన్యూ, సర్వే విభాగాల్లోనే ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 18,365 ఫిర్యాదులు అందాయి. ఇందులో మ్యూటేషన్స్ ఫిర్యాదులు 5074 రాగా, అందులో 4724 పరిష్కారం అయినట్లు మిగిలినవి పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక రికార్డుల ప్రకారం తెలుస్తోంది. అదేవిధంగా రెవెన్యూ రికార్డులలో పేర్లు, రిలేషన్, ఆధార్, మొబైల్ నంబరు తదితర సవరణల కోసం వచ్చిన ఫిర్యాదులు 4623 కాగా, 4141 పరిష్కారం అయ్యాయి. ల్యాండ్ రీసర్వేకు సంబంధించి 3696 ఫిర్యాదులు రాగా, 2799 పరిష్కారం కాగా మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. ఆస్తుల వివాదాలు, క్రిమినల్ ట్రెస్పాస్, సివిల్ వివాదాలు, మనీ మ్యాటర్స్కు సంబంధించి 1308 ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించిన క్రమబద్ధీకరణ కోసం 1011 అర్జీలు వచ్చాయి. ఇందులో 846 పరిష్కారం కాగా, 160 పెండింగ్‌లో ఉన్నాయి. పట్టాదారు పాసుపుస్తకాల కోసం 809 అర్జీలు వచ్చాయి. వాటిలో ఇంకా 86 పెండింగ్‌లో ఉన్నాయి. ఇలా రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వస్తున్నాయి. ఇక మున్సిపల్ శాఖకు సంబంధించి 1127 అర్జీలు రాగా, 62 పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 385 అర్జీలు రాగా, 40 పెండింగ్, విద్యుత్ శాఖకు సంబంధించి 263 ఫిర్యాదులు రాగా వాటిలో 24 పెండింగ్‌లో ఉన్నాయి. ఇక రేషన్ కార్డులు, డీలర్‌షిప్ సమస్యలకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 245 అర్జీలు రాగా, 40 వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక గృహ నిర్మాణశాఖలో 189 అర్జీలు రాగా, కేవలం 9 మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా మిగిలిన ప్రభుత్వ శాఖలకు సంబంధించి 1495 అర్జీలు వచ్చాయి. ఇందులో 1360 పరి ష్కారం కాగా, 132 పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇలా ఆరు నెలల కాలంలో దాదాపు 35వేల వినతిపత్రాలు గ్రీవెన్సీ సెల్‌లో అందినట్లు తెలుస్తోంది. అయితే జిల్లా స్థాయిలో అందిన ఫిర్యాదులను కలెక్టరేట్ నుంచి సిఫార్సు చేసిన ఆర్జీలను కూడా మండలస్థాయిలో పరిష్కరించడం లేదు. క్షేత్ర స్థాయిలో సమస్యను విచారించి, పరిష్కరించి ఆ ఫైల్ ను క్లోజ్ చేయాల్సి ఉంది. విచారించకుండా కొందరు, తప్పుడు సమాచారంతో మరికొందరు ఫైళ్లను క్లోజ్ చేసేస్తున్నారు. ఫలితంగా అర్జీదారులు మళ్ళీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వస్తోంది. ఈ తరహా నిర్లక్ష్యంపై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫిర్యాదులపై స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### నేరుగా టీడీపీ కార్యాలయానికి ఫిర్యాదులు..

ఇటీవల చాలా మంది రాజకీయ బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు నేరుగా ఫిర్యాదులు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఫిర్యాదుల సెల్ కు ఇటీవల బాధితుల తాకిడి ఎక్కువైంది. గత వారం క్రిందటి వరకు జిల్లా నుంచి 2116 ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఇందులో రెవిన్యూ సమస్యలే అధికంగా ఉన్నాయి. 801 అర్జీలను పరిష్కరించినట్లు టిడిపి నేతలు స్పష్టం చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎమ్మార్వో, వీఆర్వో స్థాయిలోనే పరిష్కారమయ్యే సమస్యలు కూడా ఏళ్ళతరబడి నానుతూనే ఉన్నాయి. ఫలితంగా బాధితులు కలెక్టర్ కార్యాలయ గడప తొక్కుతున్నారు. ఇప్పటికైనా మండల స్థాయిలో అధికారులు వారివద్దకు వచ్చే అర్జీలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## అసంపూర్తిగా ఉన్న బాలికల బీసీ హాస్టల్ భవనాలు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

గురుకుల పాఠశాలను నిర్మించడం జరిగింది. అక్కడ హాస్టల్ నిర్మించేందుకు భవనాలు లేకపోవడంతో పులివెందుల పట్టణంలో పొలాల మధ్య కొన్ని రూములలో బాడుగలు ఇచ్చి నడపడం జరుగు తుంది ఆ రూములు పొలాల మధ్య ఉండడంతో ఆ ప్రాంతంలో పాము లు పులులు పలు విషపురుగులు తిరుగుతుండడంతో రాత్రి సమయా లలో బాలికలు భయభ్రాంతులకు గురి కావడం జరుగుతుందని, తొండూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న భవనాలను నిర్మించే కాంట్రాక్టర్ వెళ్లిపోవడం జరిగిందని, అంతేకాకుండా అసంపూర్తిగా ఉన్న పాఠశాలను మంత్రి సందర్శించడం జరిగిందని, త్వరితగతిన ప్రభుత్వం నుండి తొండూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరం నుండి అయినా పులివెందుల నుండి తొండూరుకు గురుకుల శాల పాఠశాలకు మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరుగు తుంది అని తెలియజేశారు.



## కుల వృత్తుల వారికి ఆదరణ పథకం

**ఎంపీడీవో వెంకటరమణారెడ్డి**

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** వెనుకబడిన తరగతుల చెందిన కులవృత్తుల వారికి 2024-25 ఏడాదిగాను రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లను అందజేస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు నాయి బ్రాహ్మణ హెయిర్ డ్రెస్సింగ్ మ్యూజికల్స్ బాస్కె ట్రీ బ్లాక్ స్మిత్ కార్పెంటరీ ఆర్ట్ వర్క్స్ చేపలు పట్టడం జనరల్ పవర్ టూల్స్ స్వర్ణకారులు కుమ్మరి పాల వ్యాపారం రజకులు/లాండ్రీ, శిల్పులు, టైలరింగ్, చేనేత,వడ్రంగి రాతి చెక్కడం వంటి సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తులకు స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారించడానికి మెరుగైన సాధనాలు గ్యాడ్జెట్లను అందించడం జరుగుతుందన్నారు రాజుపాళెంమండలంలోని పైన తెలిపిన కులవృత్తుల వారు ఈనెల19 వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సభా భవనంలో జరిగే సమావేశానికి హాజరు కావాలన్నారు.


## నూతన బోరును ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం 2 వద్ద నూతన బోరును ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల నాయకులు ఎల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్ యాదవ్, చలమల నాగయ్య యాదవ్, సన్నపురి శీను, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## వెలిదండ్ల రైతుల సమక్షంలో పంట నమోదు జాబితా విడుదల

### రైతు సేవా సిబ్బంది హుస్సేన్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలం లోని సోమవారం వెల్లిదండ్ల రైతు సేవ కేంద్రాలలో రబీ 2024-25 ఈ పంట నమోదు జాబితాను విడుదల చేశారు. వెలిదండ్ల రైతు భరోసా సేవా సిబ్బంది హుస్సేన్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ, గ్రామ సభ బాగా నిర్వహించామని అన్నారు. అందులో భాగంగా వెలిదండ్ల,మరియు కర్ణ పాపయ్య పల్లె, రైతు సేవా కేంద్రంలో జరగుతున్న పంట నమోదు జాబితా, గ్రామ సభలో ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు రబీ 2024-25 కి సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను రైతు సేవ కేంద్రల వద్ద ప్రదర్శిస్తునామాని ఈ జాబితాల పై రైతుల నుంచి అభ్యంత రాల స్వీకరణ కోసం రైతు సేవ కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహిస్తునామాని తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు, సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్దతి తదితర వివరాలు నమోదు లో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరిచేసుకోవాలని,అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా ఈ నెల 18వ తేది లోపు తెలియచేయాలని తెలిపారు. అభ్యంతరాలను సరిచూసి 22వ తేదీ లోపు పరిష్కరిస్తామని తెలియచేసారు. అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం ఈ నెల మార్చి 22 వ తేదీన తుది జాబితాను రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శిస్తామని తెలిపారు. అలాగే తుది జాబితా ఆధారంగానే పంట నష్ట పరిహారం, పంటల భీమా మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికీ అర్హత పొందుతారని రైతు సేవ సిబ్బంది హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదో తరగతి పరీక్షలు



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పట్టణ పరిది లో జిల్లా పరిషత్ బాలుర, ఉన్నత పాఠశాలలో, మెయిన్ బజార్ బాలికల జిల్లా పరిషత్ పాఠశాల, రాణి వనం ప్రభుత్వ పాఠశాల, సెంట్ థామస్ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ఎర్రగుంట్లలో పరీక్ష కేంద్రా లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ముందు వారిని తనిఖీ చేసి పంపించారు. పరీక్షలు నిర్వహించే పాఠశాలల వద్ద సం బంధిత కేంద్రం నంబరు ఎంతమంది పరీక్షలు రాస్తున్నారని వివరాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందు కు మండల విద్యాశాఖ అధికారులు శివప్రసాద్, రామాంజనేయరెడ్డిలు పర్యవేక్ష ణలో తగిన చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక సీఐ నరేష్ బాబు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గట్టి బందోబస్తు నడుమ పదవ తరగతి పరీక్షలు జరుగుతు న్నాయి.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**చాపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పదవ తరగతి మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సోమవారం మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కెజిబివి లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు చాపాడులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ముందు వారిని తనిఖీ చేసి పంపించారు. పరీక్ష నిర్వహించే సమయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ వచ్చి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా 2పరీక్ష కేంద్రాలాల్లో మొత్తం 240మంది విద్యార్థులు పరీక్ష రాయవలిసి ఉండగా 238మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి శివశంకర్ తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో తగిన చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. గట్టి బందోబస్తు నడుమ పదవ తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ శివ శంఖర్ తెలిపారు.

## కడప కలెక్టరేట్‌లో.. వ్యక్తి హల్‌చల్..

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల ఎదుటే ఈ ఘటన జరి గింది. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితుడిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీ అదితి సింగ్ అధ్యక్షతన గ్రీవెన్స్ సెల్ జరి గింది. ఈ సందర్భంగా చాపాడుకు చెందిన శెట్టిపల్లి విశ్వనాథరెడ్డి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఓ డాక్టర్ నిర్లక్ష్యాన్ని జాయిం ట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో తన భార్యకు ట్యూబెక్టమి ఆపరేషన్ చికిత్స చేయడం వలన అనారోగ్యానికి గురైందన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన భార్య తీవ్ర అనారోగ్యానికి గురైందన్నాడు. అక్కడి డాక్టర్ల చు ట్టూ తిరిగిన ఫలితం కనిపించలేదన్నారు. దీంతో తనకు న్యాయం చేయాలని జేసీ ని కోరారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తా నని, డాక్టర్లపై చర్యలు తీసుకుంటానని జేసీ హామీ ఇచ్చారు. అయినా శాంతించని విశ్వనాథ రెడ్డి తన వెంట తెచ్చుకున్న బాటి ల్ పెట్రోలు వంటిపై పోసుకున్నాడు. పక్కనే ఉన్న కాని స్టేబుల్, ఇతర సిబ్బంది అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీ సులు వెంటనే రంగ ప్రవేశం చేసి పెట్రోల్ బాటల్‌ను లాగేసుకుని బాధి తుడిని అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా బాధితుడు మాట్లాడు తూ ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో తన భార్యకు ట్యూబెక్టమి ఆపరేషన్ చికిత్స చేయించినట్లు తెలిపారు. మహిళా డాక్టర్ నిర్లక్ష్యంగా సర్జరీ చేయడంతో అనారోగ్యానికి గురైందన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చానని, వారే న్యాయం చేయాలని ఆయన కోరారు. ఏది ఏమైనప్పటికీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా అధికారుల ఎదుటే ఇలా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం సం చలనం కలిగించింది. ఆమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను అధికారులు ఆరా తీస్తున్నారు.

## పది పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

### ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలకు గ్రామాలలో ఉండే సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణములోనే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా సోమవారం మండలంలోని కుంభగిరి, ఎర్రబల్లె గ్రామాలకు ఇద్దరు రైతులు వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అర్జీ పెట్టుకున్నారు రైతు తనకు సంబంధించిన భూమిని చాలా రోజుల నుండి ఆన్లైన్ చేయట్లేదని ఆన్లైన్ చేయాలని అర్జీ ఇచ్చారు మరో రైతు భూమిని సర్వే చేయాలని అర్జీలను సంబంధిత అధికారులకు అందజేశారు అనంతరం అట్లూరు మండల ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం తాహసిల్దార్ కార్యాలయ ఆవరణంలోనే నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ కడపలోని కలెక్టర్ ఆఫీస్ కు పోవాల్సిన పని లేకుండా మండలంలోనే ప్రజలు అర్జీ పెట్టుకునే అవకాశం ఉందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఇక నుంచి వైఎస్‌ఆర్ కడప

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పని చేశారు. అయితే రెండోసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009,సెప్టెంబర్ 2వ తేదీన హెలికాప్టరు దుర్ఘటనలో ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం.. వైఎస్ రాజశేఖరరెడ్డి సొంత జిల్లా అయిన కడప జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధినేత, వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ఈ క్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరును మార్చారు. అందులోని కడపను తీసి వేశారు. దీంతో వైఎస్ఆర్ జిల్లాగా మారింది. అయితే కూటమి ప్రభుత్వం సోమవారం జరిగిన కేబినెట్‌లో వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. బ్రిటిష్ కాలం నాటి నుంచి కడప జిల్లాకు ఘనమైన చరిత్ర ఉంది. ఎన్నో శతాబ్దాల పాటు కడప జిల్లా పేరు మనుగడలో ఉంది. అలాంటి పేరును తొలగించి.. కేవలం వైఎస్ఆర్ పేరు మాత్రమే ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. అలాంటి వేళ.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** నేటి సమాజానికి విలువలతో కూడిన విద్య అవసరమని మహిళా ఎంట్రెప్రెన్యూర్ రమీజా, సుమ్మాలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అక్షర కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ల మీద నిలబడటానికి క్రమశిక్షణతో కూడిన విద్య చాల అవసరం అవుతుందని చెప్పారు. అమ్మాయిలకు ప్రత్యేకంగా కళాశాలను స్థాపించడం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థిని లకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహిళాలు ఆయా రంగాల్లో రాణిస్తున్నారనే దానికి నిదర్శనం అక్షర కళాశాల అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ విజయభారతి మాట్లాడుతూ బాలికలు ఆయా రంగాల్లో రాణించేందుకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు పోటీ పరీక్షలకు కూడా తర్ఫీదును ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్ లతో పాటు ప్రయివేటు స్కాలర్‌షిప్ లను అత్యధికంగా సాధించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు భారం లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. చదువులతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అత్యధిక పథకాలు సాధిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో అక్షర అధ్యాపకులు విజయ్ కుమార్ రెడ్డి, సుబహాన్, ప్రదీప్ కుమార్ , షాహీదా బేగం, ప్రమీల, అరిఫా, శివకేశరి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఈరోజు చెన్నూరులో ప్రశాంతంగా జరిగాయి. మండల వ్యాప్తంగా సుమారు 312 మంది పరీక్షల రాస్తుండగా చెన్నూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పు బాలికల ఉన్నత పాఠశాలల ను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేయడం జరిగింది. 312 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైహాజరైనట్లు తెలుస్తోంది. పరీక్ష కేంద్రాలను తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, మండల విద్యాశాఖ అధికారి 2 సునీతా పర్యవేక్షించారు. విద్యార్థులకు త్రాగునీరు, వైద్య సదుపాయం తదితర ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించడంతోపాటు సి ఐ పురుషోత్తం రాజు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు..!

### 1.5 కేజీల గంజాయి స్వాధీనం
### ఇద్దరు వ్యక్తులను రిమాండ్ తరలింపు




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో కడప జిల్లా ఎస్పీ ఇ.జి. అశోక్‌కుమార్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ యం.రాజగోపాల్, ఎస్.ఐ. లు యం. సత్యనారాయణ, జె.రవికుమార్ పోలీస్ సిబ్బంది కలిసి బద్వేల్ టౌన్ లోని చెన్నంపల్లె ఎస్టి కాలనీ కాశినాయన గుడి సమీపంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న బద్వేల్ మున్సిపాలిటీలో రాజు వీధికి చెందిన దండు మనోజ్ కుమార్, వల్లెల వారిపల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ లను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 1.5 కేజీల గంజాయి ఉండడంతో వారి వద్ద నుంచిగంజాయి స్వాధీనం చేసుకొని పోలీసులు గంజాయినీ విక్రయిస్తున్న యువకులను రిమాండ్‌కు తరలించామని వారు తెలిపారు. నిషేధిత గంజాయి నీ ఎవరైనా వ్యక్తులు అక్రమ రవాణా గాని, అమ్మకాలు గానీ చేసిన వారిపై మరియు వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

# లింగాలలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువ లింగాల హైస్కూల్లో సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. లింగాల మండలం మైదు అన్ని పాఠశాలలో కలిపి 215 మంది విద్యార్థులకు గాను 213 మంది హాజరైనట్లు ఎంఈఓ బలరామకృష్ణ తెలిపారు. ఇద్దరూ విద్యార్థులు మాత్రమే రాలేదని అన్నారు. పదవ తరగతి ఎగ్జామ్ తొలిరోజు కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు 8:30 గంటలకి హై స్కూల్ వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఉండడంతో విద్యార్థులు ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగాయన్నారు.

# ప్రశాంతంగా జరిగిన పదోతరగతి పరీక్షలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి సోమవారం పదోతరగతికి చెందిన తెలుగు పరీక్ష జరిగింది. వేంపల్లె గ్రామంలోని రెండు పాఠశాలలో నాలుగు సెంటర్లు ఉండగా 1033 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటలకే విద్యార్థులను పిలుచుకొని తల్లిదండ్రులు ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవడంతో ఆయా పరీక్షా కేంద్రాలు కిటకిటలాడాయి. 1033 మంది విద్యార్థులకు గాను 1031 మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైహాజరు అయినట్లు ఎంఇఓ జాఫర్ సాదిక్ తెలిపారు. బాలుర పాఠశాలలోని ఏ సెంటర్ లో 260 మందికి 259 విద్యార్థులు హాజరు అయ్యారు. బి సెంటర్ లో 254కు 254 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. అలాగే బాలికల ఏ సెంటర్ లో 259కి 259 మంది విద్యార్థులు హాజరు కాగా బి సెంటర్ లో 260కి 259 మంది విద్యార్థులు హాజరు అయినట్లు ఎంఇఓ తెలిపారు. ఆయా సెంటర్లలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

# ఆర్టీసీ బస్టాండు ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్టకరం

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నూతన ఆర్టీసీ బస్టాండు రూ 2.20 కోట్ల వ్యయంతో నిర్మించడం జరిగిందని కానీ ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్టకరమని వేంపల్లి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గండి రోడ్డులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు 90% పూర్తయ్యాయని తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడి 10% పనులు పూర్తి చేసిందని... కాగా నిర్మాణ పనులు పూర్తయి కూడా ఐదు నెలలు కావస్తున్న ఇంకా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్రయాణికులు, మహిళలు, మహిళా కండక్టర్లు, మల మూత్ర విసర్జనకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మల మూత్ర విసర్జనకు వెళ్లాలంటే చుట్టూ నివాసమున్న ప్రాంతాలకు వెళ్లి అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన పంటలను నేరుగా అమ్ముకునేందుకు గత ప్రభుత్వం రూ 1.20 కోట్ల వ్యయంతోరైతు బజార్ ను నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకురాకుండా గాలికి వదిలేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో వేంపల్లి మండలం సుమారు రూ 600 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, వైయస్సార్ మెమోరియల్ పార్కు, ఉర్దూ జూనియర్ కళాశాల, తదితర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సార్వత్రిక ఎన్నికలు రావడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రధాన రోడ్లు, సెంటర్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర అభివృద్ధి పనులు ఆగిపోయాయని తర్వాత




కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఆదిపత్య పోరుతో పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పక్కనే ఉన్న అన్నమయ్య జిల్లాలో రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి 15 రోజులకు ఒకసారి వస్తుంటాడు కానీ పూర్తయిన ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించడంపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సాంప్రదాయ పద్ధతిలో ప్రతిపక్ష హోదా కల్పించాల్సిన అవసరం 1994 వ సంవత్సరం నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లు వచ్చాయని వారికి సాంప్రదాయ పద్ధతిలో ప్రతిపక్ష హోదా కల్పించడం జరిగిందన్నారు. కాగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కల్పిస్తే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని నిలదీస్తాడనే నిరాశ, నిస్పృహ, భయంతో ప్రతిపక్ష హోదా రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కటిక చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి కమతం రాజా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల పట్టణ శివార్లలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

### డ్రోన్ నిఘాతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట – సీఐ మరియు ఎస్ఐ

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణ శివారు ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గంజాయి సేవించడం, పేకాట, ఈవ్ టీజింగ్ తదితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి సేవిస్తున్న వారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సోమవారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి లు హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాల నిర్వహణ, ఈవ్ టీచింగ్ మరియు ఇతర నేరాలు జరగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడం



జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలనపై సదస్సు

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ :** గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలనపై సోమవారం ఆర్డీవో కార్యాలయము లోని థామస్ మన్రో మీటింగ్ హాలులో రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్విన్ గారి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ.. ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై కేసులు నమోదు చేయాలని, బాలల లింగ నిష్పత్తిని గమనిస్తే బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు చట్టపరమైన శిక్ష కూడా విధించడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ లలోనూ, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు చేయడం, ఆడపిల్ల వద్దంటూ కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తున్నట్టు సంపూర్ణ ఆధారాలతో తమకు తెలియజేయవచ్చు అన్నారు. లింగ వివక్ష జరుగుతుందని బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ ఆధారాలతో తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లింగ వివక్షత పై వ్యతిరేకిస్తూ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి కమిటీ అండగా ఉంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షణ అమలు చేయాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. డివిజనల్ పరిధిలో అధికారులు, ఎన్జీవోలు ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా ఆపాలని అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు




మహిళా సంరక్షణ కార్యదర్శులకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ గారు చెప్పారు. నోడల్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ సంబంధిత అధికారులతో సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రైట్ అథారిటీ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల ప్రకారము ఆర్.ఎం.పి లకు విధి విధానములపై సమావేశము నిర్వహించడం జరిగినదని చెప్పారు. ఆర్ఎంపీలు అబార్షన్స్ చేయకూడదని అలా చేసిన ఎడల చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశము నందు గైనకాలజిస్ట్ డాక్టర్ రబ్బాని, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి రామకృష్ణ, లీగల్ ఎక్స్పర్ట్ టి. మోహనకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ రేడియాలజిస్ట్ డాక్టర్ దేవిడ్ చక్రవర్తి, పీడియాట్రిషన్ డాక్టర్ బాలకృష్ణ, డెమో డి. భారతి, ఎన్జీవోలు, డెమో సిబ్బంది మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ హాజరైనారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించండి

## 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి కార్యదర్శుల కమిటీ ఎంపిక

### మండల అధ్యక్షులుగా వెంకటయ్య




**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామపంచాయతి కార్యదర్శులు 1నుంచి6 గ్రేడ్ స్థాయిలో పనిచేస్తున్న కార్యదర్శుల మండల స్థాయి కార్యవర్గ కమిటీని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల గ్రామ పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా కుశెట్టి వెంకటయ్య ఉపాధ్యక్షులుగా శీలంనిరంజన్ రెడ్డి కోశాధికారిగా కె.నాగార్జున మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కాంచన రామాంజనేయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే జనరల్ కార్యదర్శిగా ఎస్ ధనేశ్వర బాబు జాయింట్ కార్యదర్శి ఎస్ మహేష్ బి పవన్ కుమార్ గౌర సలహాదారులుగా కొట్టె బాబు ఎస్.పణింద్ర, పి.మునిరెడ్డి, ఎస్. చెడ్రాయుడును ఎన్నుకున్నారు కార్యనిర్వక సభ్యులుగా ఆర్. బాల దస్తగిరి రెడ్డి, ఎస్.సతీష్ కె.నవీన్ కుమార్ యాదవ్ ఎం. నెపోలియన్,ఎన్ కుశలవ రెడ్డి, బి అంకాలయ్య, ఏ.కపిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం ఎంపీడీవో వెంకటరమణారెడ్డిని కలిసి గ్రామపంచాయతి కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతి సచివాలయాల్లో అనుకున్న దానికన్నా పని ఎక్కువగా చేస్తున్నామని పని ఒత్తడి తగ్గించాలని ఎంపీడీవోను కోరారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిఐ



కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల హై స్కూల్ పరీక్షా కేంద్రాలను సోమవారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ మరియు పరీక్ష కేంద్రాల చుట్టూ జన సందోహం ఉండకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేందుకు విద్యార్థుల పరీక్షా కేంద్రాల వద్ద వారి బంధువులు కుటుంబ సభ్యులు మితిమీరి ప్రవర్తించ కుండా విద్యార్థులను ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వ అధికారులు పోలీసు సిబ్బంది డిపార్ట్ మెంటు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్, డి. శ్రీనివాసులు హెచ్చరించారు. కార్యక్రమంలో కలసపాడు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి రేషన్ డీలర్ నర్సారెడ్డి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణ పరిధిలోని రాణి వనం 20వ వార్డులో ఉన్న సీనియర్ రేషన్ డీలర్ నర్సారెడ్డి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ సి ద్ధాంతాలు తనకు ఎంతో ఇష్టమని, పవన్ కళ్యాణ్ నాయకత్వం, పౌర సరఫరా శాఖమంత్రి నాదెళ్ల మనోహర్ మార్గదర్శకత్వంలో పౌరసరఫరా వ్యవస్థ సమర్థంగా అమలవుతుందనే నమ్మకంతో జనసేన పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

## అగ్నివీర్ నియామకంపై అవగాహన సదస్సు



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ దేశానికి సేవ చేసుకునే అదృష్టాన్ని ఎవరు వదులుకోవద్దని, ఆర్మీ నియామకాలలో అగ్ని వీర్ ఉన్నతమైన స్థానమని గుంటూరు అసిస్టెంట్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్ సుబేదార్ డి. ఆర్. పాండ అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరిగిన అగ్ని వీర్ నియామకాలపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. అగ్ని వీర్ నియామకానికి ఎలాంటి అర్హతలు ఉండాలి, ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఎలా ఉద్యోగాన్ని సంపాదించాలి అన్న విషయాలపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు. అంది వచ్చిన అవకాశాలని సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్తులు కావాలని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్ హవిల్దార్ హెచ్. ఎన్. ఎస్. యాదవ్ కోరారు. కళాశాల విద్యార్థులు ఆర్మీ సెలక్షన్లపై ఉత్సాహంగా ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ రాచపూడి నాగభూషణం విద్యా సంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయికృష్ణ, బాల ఓబులేష్, డాక్టర్ అశోక్ ,కబీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి రేషన్ డీలర్ నర్సారెడ్డి

ఎర్రగుంట్ల– మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని రాణి వనం 20వ వార్డులో ఉన్న సీనియర్ రేషన్ డీలర్ నర్సారెడ్డి జనసేన పార్టీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈరోజు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు తనకు ఎంతో ఇష్టమని, అలాగే పవన్ కళ్యాణ్ నాయకత్వం మరియు పౌర సరఫరా శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ మార్గదర్శకత్వంలో పౌర సరఫరా వ్యవస్థ సమర్థంగా అమలవుతుందన నమ్మకంతో జనసేన పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

# ఫిర్యాదు చేసేందుకు వెళితే చిందులేసిన మున్సిపల్ కమిషనర్

## మున్సిపల్ కార్యాలయంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన బాధితులు

### ఆక్రమించుకున్న రస్తా తొలగించాలని ఫిర్యాదు

### దురుసుగా ప్రవర్తించిన కమిషనర్ రాముడు





పులివెందుల మేజర్ న్యూస్ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి ప్రజలు ఫిర్యాదు చేస్తే సమస్యల పరిష్కారం అవుతాయని చెబుతున్నప్పటికీ అందుకు విరుద్ధంగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు ఫిర్యాదు చేసిన వారిపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన సోమవారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో చోటుచేసుకుంది. పట్టణంలోని దర్గా వీధిలో 4-3-493 (15) డోర్ నెంబర్ గల ఇంటిలో ఉన్న ఒక వ్యక్తి రస్తాను ఆక్రమించుకొని కాంపౌండును ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఇంటి వెనకవైపు ఉన్న గృహ, ప్లాట్ల యజమానులు రస్తాలో నిర్మించిన కాంపౌండ్ వాల్ ను తొలగించి యధావిధిగా రాస్తాను కల్పించాలని దాదాపు ఆరు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులకు వినతి పత్రం అందజేస్తూ వస్తున్నారు. అయితే సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు రోడ్డును ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని దిశలలో రస్తా అని ఉన్న రిజిస్టర్ పత్రాలతో, ఆనాడు కమిషనర్ కు అందించిన వినతి పత్రం, సర్వేయర్ ప్రభాకర్ సర్వే చేయించి రస్తా అని ఇచ్చిన ధ్రువీకరణ పత్రంతో పాటు పాటు వినతి పత్రం అందజేశారు. దీంతో కమిషనర్ ఒక్కసారిగా ఫిర్యాదు చేసిన వారిపై మండిపడ్డారు ఆరు సంవత్సరాల నుంచి ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. చేస్తాంలే, చూస్తాంలే దురుసుగా ప్రవర్తించాడు. ఇంట్లో మగవాళ్లు ఉంటే నోటీస్ లేకుంటే ఇవ్వమని చెప్పేసరికి, అర్జీ ఇవ్వడానికి వచ్చిన వారు నోటీసు ఇంట్లో ఎవరు ఉంటే వారికి ఇస్తారు కదా ఇంటికి తాళం వేసి ఉంటే ఇంటి గోడకు అతికిస్తారు అని కమిషనర్ను ప్రశ్నించారు దీంతో కమిషనర్ ఏమి చేసుకుంటారో చేసుకోండి, అధికారులకు కంప్లైంట్ ఇస్తే తనను ట్రాన్స్ఫర్ చేస్తారు, లేదా కొడతారేమో కొట్టండి అని దురుసుగా ప్రవర్తించేసరికి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. తమకు న్యాయం జరిగే వరకు కార్యాలయం వద్ద నిరసన నిరసన వ్యక్తం చేస్తామని భీష్మించారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణ చోటుచేసుకుంది

**ఎట్టకేలకు దిగివచ్చిన కమిషనర్, ఆక్రమణలు తొలగిస్తామని హామీ**


రస్తాలో ఆక్రమణకు గురైన కట్టడాలను తొలగించి యధావిధిగా రస్తాను కొనసాగిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు హామీ ఇచ్చారు. ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు చేస్తే కమిషనర్ తమపై దురుసుగా ప్రవర్తించాడని నిరసన కార్యక్రమం చేపట్టిన ప్రజలకు కమిషనర్ హామీ ఇచ్చాడు. రెండు, మూడు రోజులలో ఆక్రమణ తొలగిస్తామని కమిషనర్ చెప్పడంతో వివాదం సద్దుమనింది

# వైవియులో 'లా' పరీక్షలు ప్రారంభం



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని మూడు, ఐదేళ్ల 'లా' కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రారంభ మయ్యాయి. మూడేళ్ల ఎల్.ఎల్.బి 3,5 సెమిస్టర్లు, ఐదేళ్లలో సంబంధించి 3, 5, 7, 9 సెమిస్టర్లు చదువు తున్న విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షకు 572 మంది విద్యార్థులు హాజరు కాగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షలను 173 మంది రాశారు. విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్త పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కేఎస్వి కృష్ణారావు పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య కాత్యాయని వివరించారు. పరీక్షల నిర్వహణలో అడిషనల్ సూపరింటిండెంట్లు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ మునికుమారి పర్యవేక్షించగా, పరిశీల కులుగా డాక్టర్ సుభాష్ చంద్ర, డాక్టర్ హరినాథ్ వచ్చారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆచార్య కాత్యాయని తెలిపారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం



ముద్దనూరు మేజర్ న్యూస్: సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకొని, పలు కారణాలవల్ల తమ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోలేని ఎస్సీ, ఎస్టి, బీసి లబ్ధిదారులు అందరికీ, వారి గృహాలను పూర్తిచేసుకొనుటకు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలియజేశారు. ఈ అదనపు ఆర్థిక సహాయంలో భాగంగా ఎస్సీ, బీసీలకు 50వేల రూపాయలు, ఎస్టీ సామాజిక వర్గానికి 75 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలియజేశారు. గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకుని అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం కోసం గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ వారిని సంప్రదించాలని ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలియజేశారు.

## విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ

### ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు




బద్వేల్ మేజర్ న్యూస్ అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాల మరియు సాధన స్కూల్ అంగన్వాడి సెంటర్ సందర్శించి నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులఅందరికి ఆల్బెండజోళ్ళు మాత్రలు వాడకం పర్యవేక్షించడమైనది, ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు మరియు అంగన్వాడీ టీచర్స్ సమావేశమైయ్యి నులిపురుగులు నివారణ కోసము మ్రింగిచే ఆల్బెండజోల్ టాబ్లెట్ ఏ విధంగా వాడేది మాత్రలు వాడటం వల్ల విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయని సూపర్వైజర్ చేయడమైనది, ఈ కార్యక్రమంలో డాక్టర్ పి రమేష్ బాబు ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే మరియు నవీన్ కుమార్ ప్రోగ్రాం మేనేజర్ ఆర్ బి ఎస్ కు రామ్మూర్తి సోషల్ వర్కర్ అండ్ సునీల్ ఎవిడెన్స్ యాక్షన్ టీం హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మరియు హెల్త్ సూపర్వైజర్ బి శివరాం రెడ్డి జనార్ధన్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# కౌలు రైతుల రక్షణ -సంక్షేమానికి నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి

### ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా సమితి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రదేశ్ కౌలు రైతు సంఘం రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించవలెనని మార్చి-17 - 2025న జిల్లా కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారి జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కౌలురైతుసంఘం కడపజిల్లా సమితి నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్. శంకర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు టి. మనోహర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాల చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని తెలియజేయడం జరిగిందని, ఇంకా అంతకుమించి పెద్ద సంఖ్యలో ఉన్నారని, రాయలసీమ ప్రాంతంలో 60 శాతం, ఉత్తరాంధ్ర 70%, మద్యాంధ్ర 80-90 శాతం ఉన్నారని, వ్యవసాయం మనుగడ సాగించాలంటే గ్రామసభలు నిర్వహించి కౌలుదారులందరికీ భూ యజమాని తో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం క్రింద 20 వేల రూపాయలను ఇవ్వాలని, కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలకు ఉచిత పంటల బీమా వర్తింపజేసి, ప్రభుత్వమే ప్రీమియం మొత్తాన్ని చెల్లించాలని, ఒక సెంటు కూడా భూమిలేని కౌలు రైతులు ఎనిమిది లక్షల మంది ఉన్నారని, వారికి ఒక్కొక్కరికి హెక్టారు భూమిని ప్రభుత్వం ఇవ్వాలని, ప్రకృతి విపత్తుల వలన, చీడ, పీడల వలన పంటలు దెబ్బతిన్నప్పుడు బీమా పరిహారాలు, ఇన్పుట్ సబ్సిడీ కౌలు రైతులకే ఇవ్వాలని, రెండు లక్షల వరకు ఋణాలను బ్యాంకులు ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులకు ఇవ్వాలని, దేవాదాయ, ధర్మాదాయ భూములను సాగు చేస్తున్న వ్యవసాయ, ఉద్యానవన రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పథకాన్ని ఇవ్వాలని, కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఈ క్రాప్ నందు నమోదు చేసి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే సౌకర్యం కల్పించాలని, ఈ విధంగా కౌలు రైతు సంఘం చేస్తున్న డిమాండ్లను నెరవేర్చుటకు ప్రభుత్వం వెంటనే చర్యలను చేపట్టవలనని లేనిపక్షంలో కౌలు రైతు సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను, ఆందోళనలను ఉధృతం చేస్తామని మాట్లాడడం జరిగింది.

# ఎమ్మార్వో ఆఫీస్‌లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

ముద్దనూరు మేజర్ న్యూస్: కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు ఇక్కడి తహసిల్దార్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ముద్దనూరు ఇన్చార్జి తాసిల్దార్ వరద కిషోర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని శుభ్రం చేయడంతో పాటు కార్యాలయ ఆవరణం చుట్టూ ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ అధికార, సిబ్బంది పాల్గొనడం జరిగిందని వివరించారు.



# డంపింగ్ యార్డ్ సమస్యపై తహశీల్దార్‌కి వినతిపత్రం




యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీలోని ఐసిఎల్ కాంపౌండ్, వంక మధ్యన ఉన్న మరియు కడప తాడపత్రి రోడ్డుకు దర్శనభాగాల ఉన్న ప్రభుత్వ బంజరు భూమిని డంపింగ్ యార్డ్ కు ఉపయోగించాలని ఈనెల 13 న జరిగిన మహిళ పక్ష సమావేశంలో తీర్మానించడం జరిగిందని ఆ స్థలాన్ని క్షేత్ర స్థాయి లో పరిశీలన జరిపి సర్వే నెంబర్ ఎంత అని పూర్తి విస్తరణ ఎంత అన్న వివరములు సేకరించి చిన్నపిల్లల పార్కు ఉపయోగించాలని సోమవారం అఖిలపక్ష నాయకులు తహశీల్దార్ ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా తాహశీల్దార్ శోభన్ బాబు మాట్లాడుతూ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని దాన్ని మరొక మార్పు పరిశీల జరిపి భూమి ఎంత విస్తీర్ణం ఉంది పరిశీలన చేసి డంపింగ్ యార్డ్ కు ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేస్తామని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. జగనన్న కాలనీలో ఒక్క సెంటు స్థలంలో ఇల్లు వేసుకుని అక్కడ నివాసం ఉంటున్న దాదాపు 23 కుటుంబాల వారు రేషన్ బియ్యం తెచ్చుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని అక్కడే ఇచ్చే మార్గం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్లు జిల్లా అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మడక శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శర్మ, రిటైర్డ్ ఐఏఎస్ విష్ణు మోహన్ రెడ్డి, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు ఈశ్వరయ్య, పరమేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ దరఖాస్తుల ఆహ్వానం

### రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ 2025-26 అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు గుంటూరులోని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా... వివిధ కేటగిరీలలో అగ్నివీర్‌ల నియామకం కోసం రిజిస్ట్రేషన్‌ను www.joinindianarmy.nic.in ద్వారా చేయవచ్చున్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 గా నిర్ణయించడమైనది. కాగా ప్రస్తుతం ఒక అభ్యర్థి అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను.. మొదటి సారిగా తెలుగుతో సహ 13 వేర్వేరు భాషలలో నిర్వహించబడుతోంది. ఎన్ సీ సీ సర్టిఫికేట్ హోల్డర్లు మరియు అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐటీఐ/డిప్లొమా అర్హత సాధించిన అభ్యర్థులకు బోనస్ మార్కులు కూడా ఇవ్వబడతాయన్నారు. గుంటూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య మరియు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ అసిస్టెంట్, అగ్నివీర్ టెక్నికల్/అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఆటోమేటెడ్ విధానంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అగ్నివీర్‌గా సైన్యంలో చేరేందుకు నిర్వహిస్తున్న రిక్రూట్‌మెంట్ కోసం ఎక్కడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదని అభ్యర్థులు గుర్తించుకోవాలని గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయం వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అసంతృప్త గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ గత వైసీపీ ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిన గృహ నిర్మాణాలకు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిందని పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలకు ప్రభుత్వం నాలుగు విడతలుగా సహాయం అందిస్తుందని దానికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయని మొదటగా ఎస్సీ, బీ.సి. లబ్ధిదారులకు బేస్మెంట్ ఖర్చు 15000, రూఫ్‌కు 15000, రూఫ్ కాస్ట్ 10000,, పూర్తి అయిన తర్వాత 10000, మొత్తం కలిపి 50, 000 అందిస్తుందని ఇక ఎస్టీ లబ్ధిదారులకు బేస్మెంట్ ఖర్చు 22,500, రూఫ్ కు 22,500,, రూఫ్ కాస్ట్ కు 15000,, పూర్తయిన తర్వాత 15000 ఇలా మొత్తం కలిపి 75000 అందజేస్తుందని కావున అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ దారులు హౌసింగ్ ఏ.ఈ ని కలిసి అర్జీలు సమర్పించు కోవలసినదిగా కోరారు.

# ప్రభుత్వ 'స్పందన'కు అధికారుల స్పందన కరువు




కలసపాడు : మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు మండల పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పందన కార్య క్రమంలో ప్రతి పేదవాడికి ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్క రించుకునేందుకు మండల స్థాయిలో స్పందన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. స్పందన కార్యక్రమం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వ హించాల్సి నప్పటికీ కొన్ని అవాంతరాలు ఉన్నట్లు మండల ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన కలసపాడు తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ మధురవాణి ఆధ్వర్యంలో జరిగే స్పం దన కార్యక్రమం సోమవారం జరుగ లేదని పలువురు ప్రజలు రైతులు వెను తిరిగి వెళ్ళడం వల్ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చే అధికారులు కరువయ్యారని మండల పరిధిలోని రైతులు ప్రజలు వెనుదిరిగి వెళ్తున్నట్లు వారు అవేదన వ్యక్తం చేశారు.




# ప్రారంభమైన 'పది' పరీక్షలు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఓఎల్ఎఫ్ బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత, హెూలీరోసరీ, శ్రీ చైతన్య, వెంగమాంబ, శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఉదయం 9.30నిలు నుండి 12.45నిల వరకు విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను రాయడం జరిగింది. ఆరు సెంటర్లలో 968 మంది విద్యార్థులు పరీక్ష రాయ ల్సి ఉండగా 963 మంది పరీక్ష రాయడం జరిగింది. ఐదు మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్ష సెంటర్ల వద్ద పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థినిలకు కలలకు రెక్కలు పథకం ద్వారా రుణాలు ఎప్పుడో..?

## విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉమ్మడి మేనిఫెస్టో 2024 లో పొందుపరిచిన మహిళా సంక్షేమం ఎప్పుడు నుంచి అమలు చేస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిని సోమవారం ప్రశ్నిం చారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచుతామన్నారు కానీ ఇంతవరకు పెంచలేదు. ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్ లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు, కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవు.అంగన్వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ చెల్లిస్తామన్నారు, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఇంతవరకు చర్యలు లేవు. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు కానీ ఇంతవరకు కల్పిం చలేదు. విద్యార్థినులకు "కలలకు రెక్కలు" పథకం ద్వారా రుణాలు అన్నారు, కానీ ఇంతవరకు ఆ ఆలోచన లేదన్నారు. పండుగ కానుకలు, పెళ్ళికానుకలు పునరుద్ధరిస్తా మన్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేక పండగలు వచ్చాయి, అనేక పెళ్లిళ్లు జరిగాయి, ఆచరణలో మాత్రం పథకం అమలు కాలేదు అన్నారు. పైగా డీలిమిటేషన్ జరిగితే మహిళలు అదనంగా 75 మంది దాకా అసెంబ్లీలోకి రావా లని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభు త్వం మంత్రులు విఫలమయ్యారని, కనీసం అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 2024 మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళా సంక్షేమం పథకాలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# వైవియు. ఇన్చార్జి విసిగా ఆచార్య అల్లం శ్రీనివాసరావు



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యా లయం ఉపకులపతిగా ఆచార్య అల్లంశ్రీనివాసరావు నియమితు లయ్యారు. నెల్లూరు విక్రమ్ సింహపురి విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పనిచేస్తున్న ఆయనను వైవియు. ఇన్చార్జి విసి.గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ గవ ర్నర్ ఆదేశానుసారం ప్రభుత్వ కార్యదర్శి కోనశశిధర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇది వరకు వైవియు. ఉపకులపతిగా పని చేసిన ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులు కావడంతో ఆయన్ను రిలీవ్ చేశారు. ఆ స్థానంలో నూతన ఇన్చార్జి వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య శ్రీనివాసరావు ఒకటి, రెండు రోజుల్లో బాధ్యత లు స్వీకరించబోతున్నారని వైవియుపిఆర్ ఓ.డాక్టర్ సరిత తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ డిఈఓ

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ప్రొద్దుటూరు డిప్యూటీ డీఈవో మీనాక్షి పరిశీలించారని ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు. ముద్దనూరు పట్టణంలోని రెండు పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 141 మంది బాలురు, 147 మంది బాలికలు ఉండగా అందరూ పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు వివరించారు.

# కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కూల్చిన భవనాలను నిర్మించాలి





కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రాయచోటి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవములో హిందువులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తిరపతి అన్నమయ్య క్షేత్ర పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు ఈరోజు కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 200 పైగా ఆశ్రమాలు కోట్లాది భక్తులు కలిగి ఉంది నిత్యం లక్షలాదిమందికి నిత్యాన్నదానం చేస్తూ కడుపు నింపుతున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమంపై బుల్డోజర్లు పంపి నిర్మాలను కూల్చడం అత్యంత బాధాకరమన్నారు తక్షణం అక్కడ కూల్చివేసిన భవనాలను తిరిగి నిర్మించాలని రాయచోటి సంఘటనలో అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు రాజకీయ పార్టీలు హిందువులను కేవలం వాడుకొని వదిలేస్తున్నారని ప్రశ్నించారు అన్న పాలజిటిక్ సనాతనిగా చెప్పుకునే పవన్ కళ్యాణ్ మంత్రిగా ఉన్న శాఖ ఆధ్వర్యంలో కాశీనాయనలో కట్టడాలు కూల్చివేత ఎలా జరిగిందని ప్రశ్నించారు హిందూ రక్షక మోదీ పరిపాలనలో పవిత్రమైన జ్యోతి క్షేత్రం ఎందుకు యుద్ధం అవుతుందని నినందించారు భవిష్యత్తులో హిందూ సంస్థలు హిందూ కార్మిక సంస్థలు హిందువులపై దాడులు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందని హెచ్చరించారు అనంతరం జేసి అతిథి సింగకు వినతి పత్రం అందించి కాశినాయన ఆశ్రమంలో కూల్చిన భవనాలను నిర్మించాలని రాయచోటిలో హిందువులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ శ్రీ గురు మాత నిచ్చలాంబ దేరంగుల నారాయణమ్మ అన్నమయ్య జిల్లా కళాక్షేత్రం అధ్యక్షుడు తుమ్మల హరినాథ్ కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు శివరాంరెడ్డి సాంబయ్య హిందూ ఫర్ ఫ్లో రీలటి ఈ క్వాలిటీ జాతీయ కార్యదర్శి లో క్నాథ్ అధికార ప్రతినిధి మల్లికా వల్లభ పాల్గొన్నారు

# అంగన్వాడి వర్కర్లను ఇబ్బంది పెడుతున్న చాపాడు సిడిపిఓపై చర్యలు తీసుకోవాలి

## యూనియన్ గౌరవాధ్యక్షులు మనోహర్ డిమాండ్

కడప ఎడ్యుకేషన్ మేజర్ నెస్ న్యూస్ ఐసిడిఎస్ పరిధిలో మైదుకూరు ప్రాజెక్టు, జీవి సత్రం సెక్టార్ గల్లా వాళ్ళ పల్లెలో అంగ న్వాడి టీచర్‌గా పని చేస్తున్న శ్రావణిని ఫేక్ రిపోర్టు ఇచ్చి మెమోల పేరుతో మానసికంగా, రాజకీయ కక్ష సాధింపుల ధోరణితో ఇబ్బం దులు గురిచేస్తున్న చాపాడు సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవా ధ్యక్షులు మనోహర్ ఒక ప్రకటనలో జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ నోటిఫికేషన్ వచ్చే నాటికి పాస్ అయిందని గుర్తు చేశారు. జూన్లో నోటిఫికేషన్ వచ్చిం దన్నారు , ఏప్రిల్, మే నెలలో పాస్ అయిన సర్టిఫికేట్ జత చేశా రన్నారు. అయితే రాజకీయ కక్ష సాధింపుల నేపథ్యంలో వాళ్ల మామ రాజకీయంగా ఉన్నాడనే కోపముతో శ్రావణిని మెమోల పేరుతో ఇబ్బందులు గురి చేయడం సరైనది కాదని తెలిపారు. అంతేకాకుండా మైదుకూరు సిడిపిఓ ఒరిజినల్ అని సర్టిఫికెట్ ఇస్తే ,అందుకు భిన్నం గా చాపాడు సిడిపివో ఫేక్ ఈయడం అంతర్యం ఏమిటని ప్రశ్నిం



చారు. చిన్నపాటి ఉద్యోగులతో ఆడుకోవడం సరైనది కాదని తెలిపారు .ఇప్పటికైనా శ్రావణిని ఇబ్బంది పెడుతున్న చాపాడు సిడిపిఓపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన చాపాడు సీడీపీఓ పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు అప్పటికి పరిష్కారం కాకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి దృష్టికి మెప్మా ఆర్పీల సమస్యలు

## టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులరెడ్డి



కడప సిటీ మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా మెప్మాలో పని చేస్తున్న ఆర్.పి లు తమ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని నేడు కడప నగరానికి చెందిన ఆర్పిలు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని కడప స్వగృహంలో కలిసి విన్నవించుకున్నారు. వారు విన్నపించిన సమస్యలలో మహిళ వికాస్యాప్ రద్దు చేయడం జీతాలను ఆర్పీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో జమ చేయడం ఆర్పీలకి గల మూడు సంవత్సరాల కాల పరిమితిని రద్దు చేయాలి గత 25 సంవత్సరాల నుండి పనిచేసిన ఆర్పిలకు సీవోలుగా పదోన్నతులు కల్పించాలి. సచివాలయ సిబ్బందిని మెప్మాలో విలీనం చేయకూడదు 8000గా గల ఆర్పీల జీతాలను 18000 చేయాలి తన దృష్టికి తీసుకువచ్చిన ఆర్పీల సమస్యలను ఈ వారంలో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, వాటిని పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మాట ఇచ్చారు.

# గానుగపెంటహనుమంతరావు సాహితీ కృషి అభినందనీయం


**పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీ**

బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ బద్వేల్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్త, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్, డాక్టర్ ,గానుగపెంట హనుమంతరావు నిర్విరామ సాహితీ కృషి ఎంతో అభినందనీయమని మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీపోతిరెడ్డి నాగార్జున రెడ్డి కొని యాడారు. సోమవారం బద్వేలులోని మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో హనుమంతరావును నాగార్జున రెడ్డి ,చవ్వా వెంగళ్రెడ్డి హనుమంతరావును స్వగృహంలోఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కవయిత్రి మొల్ల బద్వేల్ వద్ద గోపవరంలో 15 16 శతాబ్దాలలో వెనుకబడిన కుమ్మరి కులంలో జన్మించి, రామాయణాన్ని రాసిం దన్నారు. ఆమెను వెలుగులోకి తీసుకుని వచ్చి, రెండుదశాబ్దాలుగా సాహిత్య పీఠం ద్వారా సాహితీ సేవ చేస్తున్నగానుగపెంట హనుమంతరావు బద్వేల్ నియోజకవర్గ వాసి కావడం, జిల్లాకి గర్వకారణం అన్నారు. ఆయన నందలూరు ,చల్లగిరిగెల, ఆడపూరు బౌద్ధారామము, కవయిత్రి మొల్ల మొదలగు చారిత్రక ప్రదేశాల విశేషాలపై పరిశోధనలు చేసి పుస్తకాలను రచించారన్నారు. తెలుగు రామాయణ తొలి రచయిత్రి మొల్లమాంబ విగ్రహాలను గోపవరం, కడపలో ప్రతిష్టించి, తపాలా బిళ్ళ, తపాలా కవరు, ఆమె పేరుతో విడుదల చేయించారన్నారు. ఆ మహా కవయిత్రి సాహితీ జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా, 8చోట్ల చేసి మహిళల్లో చైతన్యం



తీసుకువచ్చారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి, కోటీ 17 లక్షల రూపాయల నిధులను ఏపీ మొల్ల హరిత రెస్టారెంట్ పర్యాటక కేంద్ర భవనానికి విడుదల చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. హనుమంతరావు మాట్లాడుతూ, మనిషై పుట్టిన ప్రతివాడు ఏదో ఒకటి సాధించి, సమాజా నికి గుర్తుండే కార్యక్రమాలు చేయాలన్నారు. నాగార్జున రెడ్డి తనకు మంచి మిత్రుడు అని, వారి కుటుంబం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి, ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికిఎంతో ఆత్మీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రెడ్డి, సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జీవి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# చంద్రబాబు గారూ! కనీసం నిరుద్యోగ భృతి అయిన ఇవ్వండి : ఏఐవైఎఫ్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం,ఉపాధి కల్పిస్తాం,ఉద్యోగాలు లేకపోతే నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగుల ఓట్లు దన్నుకొని అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పేరుతో ఎప్పుడు నోటిఫికేషన్ వదులుతారా అని నిరుద్యోగులు వేలకు వేల ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకుంటూ కోచింగ్ సెంటర్లలో మగ్గుతు నోటిఫికేషన్ వదులుతారేమో అని ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ వారి ఆశలు ఆవిరవుతున్నాయని వారన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా మెయిన్స్ ఎగ్జామ్ కు నిరుద్యోగులు ప్రిపేర్ అయి ఉన్నారని అవి కూడా త్వరలో విడుదల చేయాలని ,అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో దాదాపు 2 లక్షల 30 వేల పై చీరలకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిపై జాబ్ కేలండర్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు ఎలాగో ఉద్యోగాలు ఇవ్వలేరు కనీసం నిరుద్యోగ భృతి 3000 మంజూరు చేయండి అని వారు కోరారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారి హెచ్చరించారు, కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ నవీన్ నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పెండ్లిమర్రి ప్రభుత్వ పాఠశాలలో 160 మంది, వెల్లటూరు ప్రభుత్వ పాఠశాలలో 175మంది, కస్తూర్బా గాంధీ పాఠశా ల నుంచి 106, మొత్తం 441 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ. సుజాత తెలిపారు.

# పోలీస్ క్రికెట్ స్టేడియంలో అత్యాధునిక పిచ్ రోలర్

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్




కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని పోలీస్ క్రికెట్ స్టేడియం లో అత్యాధునిక పిచ్ రోలర్ ను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతమున్న పిచ్ ను క్రికెట్ టోర్నమెంట్ లకు అనుకూలంగా తీర్చిదిద్దే ప్రక్రియ లో భాగంగా రోలర్ ను తెప్పించారు. రోలర్ కు ఎస్పీ పూజ నిర్వహించి స్వయంగా డ్రైవ్ చేసి పరిశీలించారు. వర్షానికి గ్రౌండ్ తడవకుండా ఉంచేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వాటర్ ప్రూఫ్ గ్రౌండ్ షీట్ ను కూడా ఎస్పీ పరిశీలించారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల ద్వారా నూతనోత్తేజం పొందవచ్చని, స్టేడియం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది కానివారైన ఇతరులు కూడా స్టేడియం ను అద్దె ప్రాతిపదికన ఉపయోగించుకోవచ్చని, వివరాలకు 9121100641 లేదా 9000144343 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ లు టైటస్, ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డితో మైనార్టీ నాయకుల భేటీ

## పలు విషయాలపై చర్చ



పులివెందుల మేజర్ న్యూస్ వైకాపా నాయకుడు వైయస్ భాస్కర్ రెడ్డితో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్ మర్యాద పూర్వక భేటీ నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాదులోని వైయస్ భాస్కర్ రెడ్డి స్వగృహంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని విషయాలపై చర్చించారు వాటిలో భాగంగా పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని జారుతున్న రంజాన్ మాస వేడుకలను పులివెందుల ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి పులివెందుల పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ వాణిజ్య జనరల్ సెక్రటరీ రాయల్ బాబు సన్‌సార్ అత్తార్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్

బద్వేల్ మేజర్ న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సోమవారం మొదటి రోజున తెలుగు పరీక్ష కావడంతో బద్వేల్ పట్టణం లోని శ్రీ చైతన్య, స్కూలు, ఫాతిమా స్కూల్ నందు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ చంద్రమోహన్ సోమవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లకు పలు సూచనలు ఇస్తూ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా వీలు కల్పించాలని ఆయన తెలిపారు వేసవికాలం కావడంతోవిద్యార్థులు ఎండ తీవ్రత వల్ల ఇబ్బందులు కాకుండా వారికి మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉంచలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఆందోళన గురి కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తే వాలని ఆకాంక్షించారు. పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీ అలాంటివి జరగకుండా పరీక్షా కేంద్రంలో ఉన్న ఇన్విజిలేటర్లు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులను తమ గమ్యస్థానాలను చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వము ఉచిత ముగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించేందుకు సౌకర్యాలు కల్పించారని విద్యార్థులు తమ గమ్యస్థానాలకు ఆర్టీసీ బస్సులను వెళ్లాలని అలా కాకుండా ప్రైవేట్ వాహనంలో వెళ్లి ఇబ్బందులకు గురికావద్దని ఆయన కోరారు. అనంతరం పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లకు పలు సూచనలు తెలియజేశారు.

